డీఈఓకు శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు నాయకులు

విశాలాంధ్ర- దుంబ్రిగుడ :మండల కేంద్రంలో గురువారం సందర్శించిన డీఈఓ రామకృష్ణకు స్థానిక ఎంఈఓ 2 జి గేన్ను, పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది గిరి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఆయన సూచించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గిరి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఏ చిన్ని బాబు, కార్యదర్శి పోలన్న, నాయకులు ఎస్ రాజు, టి రాజు, ఏ కిరణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జిల్లాలో అభివృద్ధికి నాంది

విశాలాంధ్ర - రంపచోడవరం:2026 సంవత్సరంలో ఏజెన్సీలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో. ఈసంవత్సరం మంచి వర్షాలు పడి మంచి పంటలు పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు మంచి ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మంచి సేవలు అందించాలని రంపచోడవరం ఐటీడీఏప్రాజెక్టు అధికారిబచ్చుస్మరణ్‌రాజ్‌పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఏజెన్సీలోని వివిధ శాఖల అధికారులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రాజెక్ట్ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ముందుగా ఈ ప్రాంత ప్రజలందరికీ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, గిరిజనులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వివిధ ప్రజా ప్రతినిధులు ప్రాజెక్ట్ అధికారి వారికి బొకేలు అందజేసి కేకులు కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ప్రాజెక్ట్ అధికారి వారికి అందజేయడం జరిగింది. ప్రతి గ్రామంలో నెట్వర్క్ సేవలు. ప్రజలందరికీ సకాలంలో వైద్య సేవలు. త్రాగునీరు. విద్యాభివృద్ధి. రహదారులు తదితరవి ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటైన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. నూతన జిల్లా ఏర్పాట అయిన వలన ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాలైన సమస్యలు పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు సమస్యలు దరఖాస్తుల అర్హతలను బట్టి ప్రభుత్వ నిబంధన ప్రకారం సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డిఎస్వి రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డి ఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు,ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ సూర్య ప్రకాశం, డిఎం అండ్ హెచ్ ఓ పి. సరిత, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,ఏపిడి డేగలయ్య, పిహెచ్ఓ దేవదానం,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, తాసిల్దార్ పి. బాలాజీ.ఎంపీడీవో ప్రసాద్, ఉపాధి హామీ పథకం ఎపిడి విశ్వనాథ్ శ్రీనివాసరావు, ట్రెజరీ అధికారి కుమార్, సి డిపిఓలు కె. ఉమా, క్రాంతి కుమారి, శాంతి కుమారి, ప్రత్యూష లక్ష్మి, ఏ టి డబ్ల్యూ ఓ లు జి. శంభుడు, కృష్ణమోహన్, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు,అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు.డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు,వివిధ శాఖల సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సచివాలయ ఉద్యోగి

హార్టికల్చర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు

విశాలాంధ్ర - చింతపల్లి : విధుల పట్ల అంకితభావం పేదల పట్ల కరుణకొత్తపాలెం హార్టికల్చర్ అసిస్టెంట్ మాణిక్యాలరావుఅధికారం అంటే కేవలం కుర్చీలో కూర్చోవడం కాదు, ఆ పదవి ద్వారా సాటి మనిషికి సాయం చేయడమే అని నిరూపించారు. కొత్తపాలెం గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ ఉగ్రాంగి మాణిక్యాలరావు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక నిరుపేద మహిళకు, ఆయనే స్వయంగా చింతపల్లి ఆసుపత్రికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించి, తన మానవత్వాన్ని చాటుకున్నారు.కొత్తపాలెం పంచాయితీకి చెందిన ఒక మహిళ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నెల మొదటి రోజు కావడంతో పింఛన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ఆమె ఆసుపత్రిలో ఉండటంతో సచివాలయానికి వచ్చే స్థితిలో లేదు. ఈ విషయాన్ని తెలుసుకున్న హార్టికల్చర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు, ఆమె ఇబ్బందిని గుర్తించి మానవీయ కోణంలో స్పందించారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పింఛన్ చేరాలనే లక్ష్యంతో, మాణిక్యాలరావు స్వయంగా చింతపల్లి ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి, ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ పింఛన్ నగదును ఆమెకు అందజేశారు. ఆపద సమయంలో అధికారి స్వయంగా వచ్చి పింఛన్ అందించడంతో మహిళా లబ్ధిదారురాలు, ఆమె కుటుంబ సభ్యులు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.

గోదావరిలో దొంగలు -మత్స్య సంపద మాయం -చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర -దేవీపట్నం :మత్స్య సంపదతో తుల తూగే గోదావరి తీరం దొంగలకు ఆటపట్టుగా మారుతుంది. చేపల వేట బహిరంగంగానే జరుగుతున్నా సంభంధిత శాఖల అధికారులు ప్రోత్సాహి స్తున్నారనే విమర్శలు వెలువెత్తున్నాయి. గత కొంత కాలంగా గోదాట్లో చేపల వేట యదేచ్ఛగా సాగుతుంది. పాపికొండల అభయారాణ్యం చుట్టూ ఆవరించి ఉండగా గోదావరి ఉండగా సంబంధిత ఫారెస్ట్ అధికారులు గోదాట్లో జరుగుతున్నా చేపల వేటపై చోద్యం చూస్తున్నారు. మరో పక్క రెవెన్యూ అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవరిస్తున్నారు . ఇంత జరుగుతున్నా నాకేమి సంబంధం లేదన్నట్టు పోలీస్ శాఖ తీరు ఉంటే రాత్రికి రాత్రుళ్ళు గోదాట్లో చేపల వేట విచ్చల విడిగా సాగటమే గాక అపారమైన మత్స్య సంపద ను అక్రమార్కులు హద్దులు దాటించేస్తుస్తున్నారు అంటే వీరికి స్థానికులు, అక్రమార్కులు అండదండలు ఎలా ఉన్నాయో ఇట్టే అర్ధం అవుతుంది. రాత్రి వేళల్లో చేపలు వేట విచ్చల విడిగా చేస్తూ తెల్లారే సరికి ఏమీ లేదు అన్నట్టు వ్యాన్‌లలో రాజమండ్రి, దవలేశ్వరం వంటి ప్రాంతాలకు తరలించేస్తున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు కిక్కురుమనక పోవటం ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గోదాట్లో శీరమీను వంటి మత్స్య సంపద ను వేటాడం వల్ల అపారమైన మత్స్య సంపద అంతరించి పోతున్నా చోద్యం చూస్తున్నారు. వీరికి స్థానికంగా గోదావరినే నమ్ముకుని జీవిస్తున్న పలువురుని వేటకు దూరం చేస్తుంది.గత కొన్ని రోజులుగా ఈవ్యవహారం పైస్థానికులలో చర్చనీయ్యాంశం మారినా నాకేమి పట్టనట్టు అధికారులు వ్యవరించడం విడ్డూరం గా ఉంది.చేపల వ్యాపారులు ఏటా డిసెంబర్ జనవరి మాసాల్లో వచ్చి ఎవ్వరికి ఇచ్చే ముడుపులు వారికి ఇచ్చి పని కానిచ్చటం పరిపాటి గా మారింది.వీరికి రాజకీయం గా పలువురు అండదండలు ఉండటంతో మూడు పువ్వులు ఆరు కాయలు గా వ్యవహారం సాగుతుంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

విశాలాంధ్ర క్యాలెండరును ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రంపచోడవరం : పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి రంపచోడవరం విశాలాంధ్ర ప్రతినిధి పువ్వాడ బాల నారాయణ , టీడీపీ మండల ప్రెసిడెంట్ అనంత మోహన్ ల తో కలిసి ఈ రోజు విశాలాంధ్ర దినపత్రిక 2026 క్యాలెండరు ను ఆవిషరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పై నిష్పక్ష పాతం గా వార్త కథనాలు అందిస్తున్న విశాలాంధ్ర పత్రిక అని కొనియాడారు. పాఠకులుకు , పత్రికా యాజమాన్యంకు , రిపోర్టర్ ల కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

పేద కుటుంబానికి జే.కే ట్రస్ట్ చైర్మన్ వితరణ

విశాలాంధ్ర - చింతూరు:మండలం లోని కుమ్ము రూ గ్రామానికి చెందిన కుడియం రత్తమ్మ అనే గిరిజన మహిళ అనారోగ్యంకారణగా మృతి చెందినది.పేద కుటుంబ పెద్ద మరణించ టంతో ఆ కుటుంబానికి ఆసరాగా ఆర్థిక సాయాన్ని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే.కే.సి.ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం కుటుం సభ్యులు మీడియం మహేష్ కు .రూ. 3వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమ్ము రూ గ్రామ పెద్దలు అణిగి చంద్రయ్యా.మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర -రంపచోడవరం : పోలవరం జిల్లా సిపిఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ , మహిళా నాయకురాలు దుర్గ ఈ రోజు ఐటీడీఏ పి ఓ స్మరన్ రాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గా ఏర్పడిన పోలవరం జిల్లాలో గిరిజన అభివృద్ధి నాంది పలకాలని ఆకాంక్షించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -రంపచోడవరం : కొత్త ఏడాది లో కొత్త జిల్లా పోలవరం లో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆనందం గా ఉండాలి అని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గం లో ని 12 మండలాలు నుండి టీడీపీ నాయకులు , కార్యకర్తలు , అధికారులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే మిర్యాల శిరీష కు శుభాకాంక్షలు తెలిపారు.

చిత్తశుద్ధితో పునరంకితమై విధులు నిర్వర్తించండి

ప్రభుత్వానికి జిల్లాకు మంచి జరిగే విధంగా అధికారులు పని చేయాలి

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజుజిల్లా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో, నిభద్ధతతో విధులకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం తన క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరం(2026) వేడుకలు జరిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల ప్రజల పట్ల ప్రేమాభిమానాలు ప్రదర్శించి వారికి కావలసిన సేవలు అందించటానికి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి అన్ని శాఖాల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారానికి దిసాగా పని చేయాలని కోరారు. కలెక్టర్ ను పుష్పగుచ్ఛం మిచ్చి కలసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన వారిలో జిల్లా సూపర్ ఇంటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్,స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా,ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్ , ఇంచార్జి ఆర్డీఓ, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, సర్వే అండ్ లాండ్స్ అధికారి, వారి సిబ్బంది, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, రెవిన్యూ పరిపాలనాధికారి, వారి సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సంఘలు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఫారెస్ట్,పోలీస్ వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్, కాఫీ శాఖ అధికారులు వారి సిబ్బంది, జిల్లా పంచాయతి అధికారి, వారి సిబ్బంది, ఐటిడిఎ కార్యాలయపు సహాయ ప్రాజెక్ట్ అధికారి,వారి సిబ్బంది, డిఆర్డిఎ పిడి, వారి సిబ్బంది, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వారి సిబ్బంది, జిల్లా విశ్యశాఖాదికారి వారి సిబ్బంది, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలు 2026 కరపత్రాలు, రెవిన్యూ శాఖ నూతన డైరీ, 2026 సంవత్సర గోడ కేలండర్లను ప్రారంభించి విడుదల చేసారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒక ఆర్థిక భరోసా

టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి రమణ

విశాలాంధ్ర - చింతపల్లి:ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు ఆర్థిక భరోసా అని టీడీపీ అరకు పార్లమెంట్ కార్యదర్శి గెమ్మల రమణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ పథకం ఆర్థిక భరోసా అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు అందించే పెన్షన్ సొమ్మును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ప్రతినెల లబ్ధిదారులకు 4 వేల రూపాయల చొప్పున పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, ఒకవైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే మరోవైపు అర్హులైన లబ్ధిదారులకు ప్రతినెల 1వ తారీఖునే పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఆడిన మాట తప్పకుండా ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ఏకైక నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఈసందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -జీకేవిధి:మండలంలోని నూతన సంవత్సర సందర్భంగా ఏపీటీఎఫ్ జీకే వీధి మండల అధ్యక్షులు కిల్లంగి పెద్దబ్బాయి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి -1 దేశగిరి గోవింద పడాల్, విద్యాశాఖ అధికారి- 2 కే రామన్న, గవర్నమెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారి చేతులు మీదుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు ఎస్ రాజేశ్వరి, లోచల రామకృష్ణ, కె గణపతి, కే చిరంజీవి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం జిల్లాతో మారేడుమిల్లి అభివృద్ధికి దోహదం

అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలకు ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధికి హామీ

మండల అభివృద్ధి అధికారి పి.రవి కిషోర్

విశాలాంధ్ర -మారేడుమిల్లి:రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేసి ప్రత్యేక జిల్లాగా ప్రకటించటం హర్షణీయం అని మారేడుమిల్లి మండల అభివృద్ధికి, ముఖ్యంగా స్థానిక గిరిజనుల సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతుందని మండల పరిషత్ అధ్యక్షురాలు సార్ల లలిత కుమారి అనందం వ్యక్తం చేసారు.మారేడుమిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రకటన సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ప్రకటనను ఘనంగా నిర్వహించి రిబ్బన్ కటింగ్ చేసి పోలవరం జిల్లా గా పేరు మారుస్తూ మండల పరిషత్ కార్యాలయంలో వేడుక నిర్వహించారు.నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాతో మండలంలోని లోతట్టు ప్రాంతాలలో అభివృద్ధికి నోచుకోని రహదారులు, విద్య, వైద్యం, సమాచార వ్యవస్థల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్రణాళికల ద్వారా కేటాయించబడతాయని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.రవి కిశోర్ సూచించారు.క్రొత్తగా జిల్లాను ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ డిప్యూటీ ఎం.పి.డి.ఓ. కె. చంద్రశేఖర్, పరిపాలన అధికారిణి ఎం. రత్న కుమారి, ఏ.పి.ఓ. డి. మణికుమారి, పంచాయితీ కార్యదర్శులు,ఉప సర్పంచ్ బి.వీరబాబు కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ

సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు

విశాలాంధ్ర- జీకేవీధి:మండలంలోని రింతాడ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు పొట్టకూటి కోసం పిల్లల్ని వదిలి అమ్మమ్మ ముక్త చెంతన పెరుగుతున్న నిరుపేద ఇద్దరు పిల్లలకు మన్యపుత్ర యువజన సంఘం తరపున బట్టలు,నిత్యవసర సరుకులు సంఘ అధ్యక్షుడు సోమేశ్ కుమార్ (ఉప సర్పంచ్), సంఘ కార్యదర్శి రాజేష్ కుమార్ (పిసా కార్యదర్శి), సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు , సంఘ సభ్యులు నూతన సంవత్సరం ను పురస్కరించుకొని గురువార పంపిణీ చేశారు. రింతాడ పంచాయతీ ఇంద్రనగర్ కొత్తూరు గ్రామానికి చెందిన పాంగిరాజు చిన్నారి దంపతులు పొట్టకూటి కోసం బాపట్ల జిల్లా చిన్నగంజంలో రొయ్యల చెరువు పనికి వెళ్లారు. 12 ఏళ్ళు అక్కడే పని చేస్తున్నారు. వీరికి ఐదుగురు పిల్లలు కలరు. అక్టోబర్ నెలలు తిరిగి గ్రామానికి వచ్చి మద్యానికి బానిసై రాజు భార్యను ఇద్దరి పిల్లలతో పాటు ఉపాధి కోసం తిరిగి వలస వెళ్లారు.నెలన్నర బేబీని ఒకరి దగ్గర, ఇద్దరూ పిల్లలను అమ్మమ్మ ముక్త వద్ద వదిలి వెళ్లడంతో అమ్మమ్మ ఆశ్రయం పొందుతున్నారు. ఈ విషయాన్ని సంఘ అధ్యక్షుడు సోమేశ్ కుమార్ తెలుసుకొని సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు ఆర్థిక సాయంతో నిత్యవసర సరుకులు, బట్టలు సంఘ తరపున పిల్లల అమ్మమ్మకు అందజేశారు. ఇటీవలే ఒకరి సంరక్షణలో పెరుగుతున్న చిన్నారిని బాలల సంరక్షణ గృహ నిర్వాహకుల ఆధీనంలో పెరుగుతుంది. ఈ ఇద్దరు పిల్లలకు తల్లిదండ్రులు అమ్మమ్మ వద్దే వదిలి వెళ్లారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శివాజీ,చంద్రశేఖర్, పిల్లల బంధువులు అమ్మమ్మ ముక్త తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకములు జారి

తాసిల్దార్ హెచ్ అన్నాజీ రావు

విశాలాంధ్ర -జికె విధి:మండలంలోని గతంలో జీకే వీధి మండలంలో రీ సర్వే జరిగిన 6 గ్రామాలలో(కంపుమానుపాకలు, ఈతరొబ్బుల,బొడ్డుమానుపాకలు, నేలజర్త,డోకూలూరు, కొండవాడ) రైతులకి జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకం స్తానంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముద్ర తో కూడిన కొత్త పట్టాదార్ పాసుపుస్తకములు జారీ కార్యక్రమం ఈనెల 2 తేదీ నుండి 9వ తేదీ వరకు సంబందిత గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం ప్రజా ప్రతినిదుల సమక్షంలో నిర్వహించబడుతుందిని మండల తాసిల్దార్ హెచ్ అన్నాజీ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాదారు స్వయంగా వచ్చి వారి వద్ద గతంలో జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకమును అక్కడ ఉన్న సంబందిత రెవిన్యూ అధికారి వారికి అందజేసి కొత్త పట్టాదార్ పాసుపుస్తకము పొందవలసిందిగా ఆయన కోరారు.

పోలవరం పేరు తో కార్యాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర-వై.రామవరం:మండలం లో ప్రభుత్వ ప్రధాన



కార్యాలయాలను పోలవరం జిల్లా పేరుతో అధికారులు గురువారం ప్రారంభించారు.తహాసీల్దార్ కార్యాలయంలో తహాసీల్దార్ వేణుగోపాల్ కేకు కట్ చేసి నూతన పరిపాలన విధానానికి శ్రీకారం చుట్టారు.మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో బాపన్న దొర ఆద్వర్యం లో ఎంపీపీ ఆనందరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి,ఇతర ప్రజాప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయానికి కొత్త జిల్లా పేరు పెట్టారు.కార్యక్రమాల్లో టీడీపీ నాయకుడు గొర్లె శ్రీకాంత్, రెడ్డి సత్యనారాయణ, మడకం రామలక్ష్మి,ఆర్ ఐ వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాపీ న్యూ ఇయర్ 2026

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రతి ఇంటి ముందు నూతన సంవత్సర శుభాకాంక్షలు(2026) తెలుపుతూ ఆడపడుచులు రంగవల్లులు తీర్చిదిద్దారు. అలాగే అర్ధరాత్రి 12 గంటల నుండి క్రైస్తవ సోదరులు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థనలు చేశారు. స్నేహితులందరూ బంధువులందరూ ప్రజలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కుంటూ ఆనందంగా గడిపారు.

నూతన ఎస్సై బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- వీరఘట్టం: నూతన ఎస్సైగా ఎస్ షణ్ముఖరావు గురువారం వీరఘట్టం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూస్తాను అని తెలిపారు

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు



విశాలాంధ్ర - చింతపల్లి:2026 నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. 2025 ఏడాదికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్థానిక వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియారాణి దంపతులు తమ కుమార్తె తో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కుని నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదే క్రమంలో మండలంలోని ప్రజలంతా కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కోవడంతో పాటు సంబరాలు జరుపుకున్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూనవరం:కూనవరంలో వేములపల్లి రామారావు పూరిల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న వెంటనే చింతూరు కి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ స్పందించి తమ జెకెసిటీ ట్రస్ట్ ద్వారా రూ 5000 నగదు,బియ్యం,రగ్గులు అందించారు. అలాగే ఇంటికి సరిపడ రేకులు, ఇనుప గొట్టాలు శుక్రవారం పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ పంపిణీ లో టీడీపీ మండల అధ్యక్షుడు యదవల్లి భాస్కర్ రావు,నాయకులు పోడియం అప్పారావు,చెలికాని ఉమా మహేశ్వరావు,వెంకట్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరంలో కొత్త విషయాలు నేర్చుకోవాలి

సి. ఐ గోపాలకృష్ణ

విశాలాంధ్ర -చింతూరు: చింతూరు పోలీస్ స్టేషన్ లో సర్కిల్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు గురువారం సిఐ గోపాలకృష్ణ ఎస్సై రమేష్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో సిబ్బంది అంతా తమ ఆలోచనలు కొత్త కొత్తగా ఉండాలని, చెడు అలవాటులను దూరం చేసుకుని, ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించాలని, ఆరోగ్యానికి యోగ నేర్చుకోవాలని, అలాగే ఈత నేర్చుకోవాలన్నారు. ప్రతి విషయంలోనూ కంప్యూటర్ అనుసంధానం అయినందున కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ, విధినిర్వహణలో మొదటి శ్రేణి లో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లికార్జున్,యం. కొనం దొర తదితర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర కేలండర్లను ఆవిష్కరించిన సిఐ ఎస్సై లు

విశాలాంధ్ర-చింతూరు:2026 సం విశాలాంధ్ర కేలండర్లను చింతూరు సిఐ గోపాలకృష్ణ ఎస్సై రమేష్ పోలీస్ స్టేషన్ కాంప్లేక్స్‌లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేద ప్రజల పట్ల అంకితభావంతో బేధబావజాలం లేకుండా పోరాడే పత్రిక విశాలాంధ్ర అని పేర్కొన్నారు.ఎస్సై రమేష్‌మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక చాలా ప్రసిద్దిగాంచిన పత్రికఅని దినదినాభివృద్ధి చెంది పేద ప్రజలకు మరింత చేరువ కావాలని ప్రజలందరూ విశాలాంధ్రపత్రికనుఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

2026 ఏడాది అందరికీ శుభాలు కలగాలి

విశాలాంధ్ర-చింతపల్లి:2026 ఏడాదిలో అందరికీ సకల శుభాలు కలగాలని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మండల టిడిపి నాయకులు మధు, నాగం నాయుడు లు ఆమెను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026 ఏడాది అందరికీ శుభాలు శుభాలు కలిగించేదిగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి, అదే క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చింతపల్లి మండలంలో కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వారికి ఆమె సూచించారు.

విశాలాంధ్ర
పేజి నెం. 2
అల్లూరి సీతారామరాజు
శుక్రవారం 02, జనవరి 2026

ఎమ్మెల్యే,ఎంపీకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర -జీకే వీధి:2026 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరుకు ఎంపీ శ్రీమతి గుమ్మా తనూజ రాణి,పాడేరు మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కు గూడెం కొత్త వీధి వైసిపి నాయకులు ఎంపీపీ, వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో వారి పార్టీ కార్యాలయల నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జీకే వీధి మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగ్య సామ్యంతో జిల్లా అభివృద్ధికి అధికారులు పునారంకితం కావాలి

ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: జిల్లా అభివృద్ధికి ప్రజలతో కలిసి అధికారులు, సిబ్బంది పునరంకితం కావాలని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, వై సిటీ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజా పిలుపునిచ్చారు. గురువారం ఉదయం తన క్యాంప్ కార్యాలయంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని (2026) ఆహ్వానించిన నేపధ్యంలో జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది జాయింట్ కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయం లో పుష్ప గుచ్చలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చేరే విధంగా అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఇందుకు ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అమలుకు కృషి చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారికి పుష్పగుచ్ఛాం మిచ్చి కలసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన వారిలో స్థానిక ప్రజా ప్రతినిధులు,ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్ , ఇంచార్జి ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి, పరిపాలన అధికారి, సిబ్బంది,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, రెవిన్యూ పరిపాలనాధికారి, వారి సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సంఘులు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఫారెస్ట్,పోలీస్ వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్, కాఫీ శాఖ అధికారులు వారి సిబ్బంది, జిల్లా పంచాయతి అధికారి, వారి సిబ్బంది, డిఆర్డిఎ పిడి, వారి సిబ్బంది, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సిబ్బంది, జిల్లా విశ్యశాఖాదికారి సిబ్బంది, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- పాడేరు:జోసెఫ్రా మల్టీమీడియా ఇన్స్టిట్యూషన్ తరపున మంచి కార్యక్రమం చేయాలన్న సదా ఉద్దేశంతో ఏఎస్ఆర్ జిల్లా జిమాడుగుల మండలం రోడ్డు బైలు గ్రామంలో పేదరికంలో ఉన్నటువంటి కుటుంబానికి చెందిన నలుగురు పిల్లలకు నిత్యవసర సరుకులు , దుప్పట్లు, బట్టలు, కొంత ఆర్థిక సాయం చేశారు.సంస్థ డైరెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ పిల్లలకు సరైన చదువు లేని పక్షంలో చదువు విషయమై ఇన్స్టిట్యూట్ తరపున కూడా సహాయం చేస్తామన్నారు. ఉన్నతమైన చదువులు చదివి మన జిల్లాకే కాకుండా మన దేశానికి పేరు తెచ్చే విధంగా పిల్లలు ఎదగాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొని అభినందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇనిస్టిట్యూట్ సిబ్బంది వెంకట్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కేసా కమిటీ మండల అధ్యక్షుడు రామకృష్ణ

విశాలాంధ్ర - చింతపల్లి: కులమతాలు, రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, టిడిపి సీనియర్ నాయకుడు, పిసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణఅన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ ఏఎన్ఎం డి రమణమ్మ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటవ తారీఖున అందజేస్తున్న ఈ పెన్షన్ పథకాన్ని డిసెంబర్ లో జనవరి నెల పెన్షన్ సొమ్మును ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 31 బుధవారం 90 శాతానికి పైగా అర్హులకు సచివాలయ ఉద్యోగులతో కలసి పెన్షన్ సొమ్ము అందించడం జరిగిందని మిగిలిన లబ్ధిదారులకు గురువారం పెన్షన్ సొమ్మును అందించడం జరిగిందన్నారు. ఇటువంటి సదవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఆరోగ్య శాఖ అధికారికి నూతన శుభాకాంక్షలు తెలిపైన జర్నలిస్టు మిత్రులు

విశాలాంధ్ర -పాడేరు:నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్ నీ పాడేరు జర్నలిస్టు మిత్రులు సి హెచ్ వి రమణ, కె కృష్ణరావు కలిసి పూలబొక్కే, మినీ స్పైరల్ డైరీ అందజేసి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏపీ జానపద కళల సృజనాత్మక అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన సైనికుడు గణేష్

విశాలాంధ్ర -జీకే వీధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళల సృజనాత్మక అకాడమీ చైర్మన్, పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఒంపూరి గంగులయ్య కి గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయితీ జనసేన పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ పార్టీ కార్యాలయం నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

జిసిసి కిడారిను ఎమ్మెల్యే మత్స్యరాశకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విలేకరులు

విశాలాంధ్ర -పాడేరు :2026 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పాడేరు నియోజకవర్గం శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు లను ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మహేష్, కార్యదర్శి కృష్ణారావు, కోశాధికారి రాములతో పాటు లక్ష్మీ శ్వరరావు, శ్రావణ్ కుమార్, శంకర్ సంఘ సభ్యులకు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లుగా ఆయుస్సు ఆరోగ్యాలతో వర్ధిల్లుతూ గిరిజన ప్రాంత ప్రజలకు మరింత సేవ చేయాలని గిరిజన ప్రాంతం అభివృద్ధికై మీ వంతు కృషి చేయాలని వారు కోరారు. అనంతరం ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం 2026 క్యాలెండర్ ను కిడారి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే కిడారి శ్రావణ్ కుమార్ కు విశ్వేశ్వర రాజుకులకు దుస్సాల్వ కప్పి మెమొంటోస్ అందించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తోటి విలేకరుల మిత్రులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏలో 2026 సంవత్సర నూతన దినోత్సవ వేడుకలు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవర్ సిప్నల్‌కు ఐటీడీఏ అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏపీఓ చినబాబు, డీడీ అన్న దొర్రై, గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రమాదేవి, ఏవో సునీల్, డీపీఓ సతీష్ కుమార్, గిరిజన సంక్షేమ పాఠశాలల సిబ్బంది గురుకుల పాఠశాలల సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

బాలల ఆరోగ్య భవిష్యత్తే ధ్యేయంగా డీఈఐసీ సేవలు

ఆర్.బి.ఎస్.కె పీఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర - పార్వతీపురం : చిన్నారులకు ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించినప్పుడే భవిష్యత్ బలంగా ఉంటుందని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ సేవలపై సిబ్బందితో సమీక్షించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు డిఈఐసిలో చిన్నారులకు అందజేసిన సేవల వివరాలు, నివేదికలు, నిర్వహణ ప్రక్రియ, పురోగతి, ఇంకా మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై విశ్లేషించారు. సిబ్బంది వారీగా వారు నిర్వర్తిస్తున్న వైద్య సేవలు, ఎర్లీ ఇంటర్వెన్షన్, థెరపీలు, వైద్య పరీక్షలు, నిర్వహణ ప్రక్రియపై తెలుసుకొని బాలల ఆరోగ్యం మెరుగు, పర్యవేక్షణపై ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ 4డిలు అయినటువంటి పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో జాప్యం, శారీరక మానసిక వైకల్యంతో ఉన్నవారికి డిఈఐసి కేంద్రంలో లో చికిత్స, పర్యవేక్షణ అందించడం జరుగుతుందన్నారు. 4డి లు గుర్తించే లక్ష్యంగా అంగన్వాడీ, పాఠశాల పిల్లలకు ఆర్.బి.ఎస్.కె హెల్త్ స్క్రీనింగ్ వైద్యారోగ్య శాఖ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరానికి ఇప్పటివరకు కేంద్రంలో ప్రతీ రోజూ ఓపి ద్వారా 3,209 మంది పిల్లలకు తనిఖీలు, పర్యవేక్షణ నిర్వహించడం జరిగిందనీ, పెదవి చీలిక, వంకర పాదాలు, గుండె (సిహెచ్.డి), కంటి సంబంధిత సమస్యలతో గుర్తించిన 34 మందికి అనుసంధాన ఆసుపత్రుల ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు చేపట్టడం జరిగిందన్నారు. 4డి లతో ఉన్న వారిని త్వరగా గుర్తించి డిఈఐసి కేంద్రంలో తగు చికిత్స, పర్యవేక్షణతో పిల్లలకు ఆరోగ్యకర భవిష్యత్ తో అందజేయడంతో పాటు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు డా. సౌజన్య, సైకాలజిస్ట్ క ృష?వేణి, ఆప్తోమెటిస్ట్ స్వాతి, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ స్రవంతి, ల్యాబ్ టెక్నీషియన్ రేవతి, స్టాఫ్ లక్ష్మీ, మంగ, ఆర్.కె.ఎస్.కె కౌన్సిలర్ భారతి, సోషల్ వర్కర్ మంగ పాల్గొన్నారు.

అమ్మా సేవాసమితి క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాఆసుపత్రి కేంద్రంలో గతఐదేళ్లుగా నిరంతరం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జిల్లెలమూడి అమ్మసేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పార్వతీపురం సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్ వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగశివజ్యోతిలు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా ఆసుపత్రి కార్యాలయంలో క్యాలెండర్లను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మా సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు గంటేడ సోమేశ్వరరావు, చిన్నము నాయుడు, సభ్యులు బిటి నాయుడు, అడవి నాయుడు, బి.శ్రీరాములు, పి.చిన్నమునాయుడు, నరసింహ మూర్తి, పిఎల్ నాయుడు, బంటు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాతృ స్వరూపిణి అమ్మ చేసిన సేవలను వివరించారు.

సీతానగరం ఎస్ఐగా హేమలత బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం : సీతానగరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం. హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన ఎం రాజేశ్ కు పార్వతీపురం రూరల్ కు బదిలీ జరిగిన సంగతి తెలిసిందే.బదిలీ జరిగిన ఎస్ఐ రాజేష్ ఆమెకు బాధ్యతలను అప్పగించడంతో పాటు సిబ్బందిని పరిచయంచేశారు. మండలంలోని పలుఅంశాలను వివరించారు. 2023 ట్రైనీ ఎస్ఐగా ఎంపికైన హేమలత 2024లో ట్రైనింగుకువెళ్ళి శిక్షణ పూర్తి చేసుకుని 2025లో పిఎస్ఐగా పనిచేసిన తర్వాత మొదటి పోస్టింగును సీతానగరంలో అప్పగిస్తూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఉత్తర్వులు జారీచేయడంతో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. కొత్త ఏడాదినాడు ఉద్యోగంలో బాధ్యతలుచేపట్టడం ఎంతోఆనందంగా ఉందని,మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని పనిచేస్తానని విలేకరులకు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల ప్రజలు, స్టేషన్ పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలతో మండలంలో పోలీసింగ్ ను నిర్వహిస్తానని తెలిపారు. మండలంలో ఎక్కువగా రాష్ట్రీయ ప్రధానరహదారి ఉండడంతో ప్రమాదాలు నివారణపై ప్రత్యేకద ృష్టి సారిస్తానన్నారు. రోడ్డుప్రమాదాలనివారణకు, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణకు, వాహనదారులు హెల్మెట్లు వాడకంపైన, రోడ్ల నియమ నిబంధనలు పాటించే విధముగా తగు చర్యలు తీసుకుంటానన్నారు. అవగాహన కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తానని తెలిపారు.రిలీవ్ అయిన ఎస్ఐ రాజేష్ కు,ఆమెకు ఏఎస్ఐ లక్ష్మణరావు, హెచ్సీలు, పోలీస్ కానిస్టేబుల్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎస్సైగా జాయిన్ అయిన హేమలతను మండలంలోని పలువురు ప్రముఖులు, అధికారులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా చేరిన హేమలత మండలంలో మొదటి మహిళా ఎస్సై కావడం గమనార్హం.

నూతన ఏడాది ఘనంగా జరిగిన ముడుపుల పూజలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నూతన సంవత్సరం మొదటిరోజు గురువారం కావడంతో ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దూరప్రాంతాలనుండి చలినికూడా లెక్క చేయకుండా వచ్చినభక్తులతో ఆలయం సందడిగా కనిపించింది. కొత్త సంవత్సరం కావడంతో నవనీత అలంకరణలో స్వామివారికి ముడుపుల పూజలను నిర్వహించగా, భక్తులుపూజలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఆలయ ప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసా చార్యులు, రామానుజా చార్యులు, టీటీడీ పారాయణకర్త కె.శ్రీనివాసరావులు తెలిపారు. దీంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు, తులసిమాలలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. ప్రతీగురువారం ముడుపులు పూజలకు వస్తున్న భక్తులు నిర్మలమైన మనస్సుతో పూజలు చేస్తూ 27సార్లు ఆలయంచుట్టూ మంత్రాల ఉచ్ఛ రిస్తూ ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. ఈపూజా కార్యక్రమాల్లో ఆలయధర్మకర్త దంపతులు చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతిలతో పాటు భక్తజనం పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులతో పాటు కె.మురారి, పవణ్ కళ్యాణ్ ఆచార్యులు, కృష్ణమోహన్ ఆచార్యులు, ఉదయ్‌కృష్ణ మాచార్యులు, విహారి, ప్రసాద్, శ్రీకర్ ఆచార్యులు, రఘు, కిరీటి తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు కావడంతో పెద్దఎత్తున మహిళ భక్తులు, యువతీ యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని పూజించుకున్నారు. ఆలయప్రాంగణం లక్ష్మీనరసింహస్వామి, జైశ్రీమన్నారాయణ, గోవింద అంటూ నామస్మరణతో మార్మోగింది. నూతన సంవత్సరం కావడంతో అర్చకులు అంతా ఆనందంతో మధ్యాహ్నం ఖాళీ సమయంలో కొంత సమయం క్రికెట్ ఆడటంతో చూసిన భక్తులు అభినందించారు.

నిరుపేదలకు, రోగులకు దుప్పట్లు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణంలో ఉన్న శ్రీ విజయ మల్టీ స్పెస్పాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని నిరుపేదలకు,రోగులకు దుప్పట్లు రగ్గులు చీరలు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా మేనేజర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మెడికల్ వింగ్ స్టేట్ చైర్మన్ దూబ రాంబాబు జన్మదినం పురస్కరించుకొని ఆయన చేతులు మీదుగా వందలాది మంది నిరుపేదలకు, విజయ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు దుప్పట్లు,పండ్లను పంపిణీ చేశారు.వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు 2026 క్యాలెండర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు విధిగా పాటించాలి

జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : రహదారి భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, వాహన చోదకులు రహదారి నిబంధనలను విధిగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.ప్రభాకర రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో 'జాతీయ రహదారి భద్రతా మాసో త్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించేటప్పుడు చిన్నపాటి అజాగ్రత్త పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లేనని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు తమ ప్రాణాలతో పాటు, తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు మరియు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా రవాణా అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంధన శకట తనిఖీదారులు, పరిపాలన అధికారి, సిబ్బంది ఉన్నారు.

మంత్రికి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర - సాలూరు : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకను పురష్కరించుకొని గురువారం మంత్రి సంధ్యారాణి కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన వారితో క్యాంప్ కార్యాలయం కిటకిటలాడింది.అధికారులు, ప్రజాప్రతినిధులు, అభి మానులు, పార్టీ కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం 8 గంటల నుండి సందర్శకుల తాకిడితో క్యాంప్ కార్యాలయం కళకళలాడింది. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదికపై నిలబడి శుభాకాంక్షలు తెలియ జేయటానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారికి కార్యాలయం వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరంలో అన్నివర్గాల వారికి అంతా మంచే జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి నుండి జిల్లాలో నాలుగో విడత భూ రీ సర్వే

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : నేటి నుండి జిల్లాలో నాల్గవ విడత భూ రీ సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. నాల్గవ విడత రీ సర్వేలో మొత్తం 121 గ్రామాలలో రీ సర్వే నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర?యించిన షెడ్యూల్ ప్రకారం, రీ సర్వే కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే ద్వారా భూసమస్యల పరిష్కారం, భూములపై స్పష్టమైన హక్కులు, ఆధునిక మ్యాప్‌ల రూపకల్పన వంటి ప్రయోజనాల ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు మరియు భూస్వాములు తమ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, పట్టాలు మరియు ఇతర అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో తాము గాని లేదా వారి కుటుంబ సభ్యులు గాని తప్పనిసరిగా హాజరై సర్వే, రెవెన్యూ సిబ్బందికి సంపూర? సహకారం అందించవలసిందిగా కలెక్టర్ కోరారు. రీ సర్వే కార్యక్రమం వల్ల భవిష్యత్తులో భూమి సంబంధిత వివాదాలు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు.

జిల్లా వైద్య అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. భాస్కరరావు మరియు జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. జి. నాగభూషణరావు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా. సూర్య కౌశిక్ లకు నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్లు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో నేత్ర వైద్య సేవలు అందిస్తున్న మీకందరికీ అభినందనలు తెలుపుతూ జిల్లాలో ఇంకా ఉన్నతమైన నేత్ర వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు.

విశాఖ రేంజ్ ఐజీకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : విశాఖ పట్నం రేంజ్ డీఐజీగా విధులు నిర్వహిస్తున్న గోపినాథ్ పదోన్నతిపై గురువారం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఐజీగా బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ జట్టిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర మరియు పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు.

పండగ వాతావరణంలో ఎమ్మెల్యే నిమ్మక స్వగృహంలో నూతన దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వీరఘట్టం : పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ స్వగ్రామం రాజపురంలో 2026 సంవత్సర నూతన దినోత్సవం వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. ఎమ్మెల్యేకు నాలుగు మండలాల అధికారులు ప్రజా ప్రతినిధులు అజయ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నవనీత అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీవేణుగోపాలస్వామి



విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో గురువారంనాడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నవనీత అలంకరణలో స్వామివారికి ఘనముగా పూజలు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసా చార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ పారాయణకర్త శ్రీనివాసరావులతో పాటు కె.మురారి,పవణ్ కళ్యాణ్ ఆచార్యులు, కృష్ణమోహన్ ఆచార్యులు, ఉదయ్ కృష్ణమచార్యులు, విహారి, ప్రసాద్, శ్రీకర్ ఆచార్యులు, రఘు, కిరీటి తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకటగోపాలక ృష? భారతిలు , జైశ్రీమన్నారాయణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ హేమలత, ఏఎస్ఐ లక్ష్మణరావుల ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. స్వామివారిని వెన్నతో అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకోవడం గమనార్హం.

మాజీ మంత్రి కిమిడిను కలిసిన స్టేట్ డైరెక్టర్లు

విశాలాంధ్ర - సీతానగరం : రాష్ట్ర టీడీపీ మాజీ అధ్యక్షులు, మాజీమంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి.కళా వెంకటరావును నియోజక వర్గంలోని పలువురు టిడిపి నాయకులు డైరెక్టర్లు అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభా కాంక్షలు తెలిపినవారిలో గొట్టాపు వెంకట నాయుడు, బొమ్మినాయిని లక్ష్మణరావు, గోరజాన చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - వీరఘట్టం : నూతన ఎస్సైగా ఎస్.షణ్ముఖరావు గురువారం వీరఘట్టం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూస్తాను అని తెలిపారు.

గిరిజనులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను పంచుకున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్లు

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా ఎస్. ప్రభాకరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ యశ్వంత్ కుమార్ రెడ్డిలు నూతన సంవత్సర వేడుకలను సాదాసీదాగా, ఆత్మీయంగా గిరిజనులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను గురువారం నాడు జరుపుకున్నారు. ఆడంబరాలకు దూరంగా, మారుమూల గిరిజన గ్రామంలోని గిరిజన కుటుంబాల మధ్యకు వెళ్లి వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు.

ప్రజాప్రతినిధులకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ, సచివాలయ అధికారులు

విశాలాంధ్ర - సీతానగరం : నూతన సంవత్సరం సందర్భంగా గురువారంనాడు మండల స్థాయి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్రకు, జిల్లా స్థాయి అధికారులకు, డివిజన్ అధికా రులకు, గ్రామ సర్పంచులకు, ఎంపీటీ సీలకు, గ్రామ స్థాయి నాయకులకు, గ్రామ స్థాయి అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసినట్లు మండలంలోని 35 గ్రామ పంచాయతీల పీడీఓలు, 21 గ్రామసచివాలయాల పరిధిలో చేస్తున్న అధికారులు తెలిపారు. అంతా కలిసికట్టుగావెళ్లి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.

నూతనసంవత్సరంలో నిర్దేశించుకొన్న లక్ష్యాలను చేరుకోవాలి

జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : నూతన సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా ప్రజలకు మరింత సమర్థవంతమైన మెరుగైన సేవలను అందించాలని, నూతన సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరువుకోవాలని తెలియజేస్తూ జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, స్పెషల్ బ్రాంచి, డిసిఆర్బి, ఏ.ఆర్, జిల్లా పోలీసు కార్యాలయాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది, మరియు జిల్లాలోని సి.ఐలు, ఎస్సైలు విచ్చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను,పూలమొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు. కేకును కోసి అందరికీ పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి,ఎస్బిసిఐ రమణ మూర్తి, డిసిఆర్బీసిఐఆదం, ఏఆర్ ఆర్ఐలు నాయుడు,రాంబాబు, శ్రీనివాస రావు, జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ లు మరియు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీకి, జెడ్పీటీసీలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములునాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జిలకు మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవోలు వర్మ, శివ ప్రసాదులు, మండలంలోని అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు బొకేలును అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో ప్రసాద్ కు వారంతా శుభాకాంక్షలు తెలిపారు. తహాశీల్దార్ ప్రసన్న కుమార్‌కు రెవెన్యూ అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, వీఆర్వోలు శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవోలు వర్మ శివ ప్రసాదులకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ అధికారి అవినాష్‌కు ఏఈఓలు, గ్రామ వ్యవసాయ సహా యకులు శుభాకాంక్షలు తెలిపారు. పశు వైద్యశాఖ ఏడి శ్రీనివాసరావుకు వైద్యులు రామారావు పశువైద్యశాఖ కార్యాలయ సిబ్బంది, పశు వైద్య గ్రామ సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉషారాణి, పావనిలకు,పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీకాంత్‌లకు వైద్య సిబ్బంది, సచివాలయ వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలి పారు. బూర్జ ఆయుర్వేద వైద్యులు టి హేమాక్షికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ శశి భూషణరావుకు విద్యుత్ శాఖ కార్యాల య సిబ్బంది, సచివాలయ విద్యుత్ లైన్మెన్లు శుభాకాంక్షలు తెలిపారు. వెలుగు ఏపిఎం భారతికు సీసీలు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా మండలం లోని అన్ని పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ నియమించగా వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ముస్తాబు కార్యక్రమం గూర్చి వివరించారు.

ఎమ్మెల్యే జగదీశ్వరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

విశాలాంధ్ర - జియ్యమ్మ వలస : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా గురువారం కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ తోయక జగదీశ్వరికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కర్రి ధర్మారావు తన సిబ్బందితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వెళ్లిన ఆయన గుమ్మలక్ష్మీపురంలోని ఆమె క్యాంప్ కార్యాలయంలో దుస్సాలువతో సత్కరించడం జరిగింది అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ ఉన్నతాధికారులు నియోజకవర్గ అభివ ృద్ధిలో భాగస్వామలై ఈ 2026వ సంవత్సరంలో ఈ నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో ముందుండేలా చూడాలని వారిని అన్నారు ఎంపీడీవో కర్రి ధర్మారావు డిప్యూటీ ఎంపీడీవో హరి ప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ ఎం సి హెచ్ సత్య ప్రసాద్ కార్యాలయ సిబ్బంది మరియు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ ప్రభాకర్ రెడ్డికు నూతన సంవత్సరశుభాకాంక్షలను జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, పార్వతీపురం పాలకొండ సబ్ కలెక్టర్లు డాక్టర్ ఆర్ వైశాలి స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, ఏఎస్పీ ఎం వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ ఏఎస్పీ వి.మనీషా రెడ్డి తదితర జిల్లా,డివిజన్, మండల అధికారులతో పాటు ప్రజా ప్రతి నిధులు నాయకులు పెద్ద ఎత్తున తరలి విచ్చేసి పుష్ప గుచ్ఛంలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. కేకును కోసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర - బెలగాం : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలోని పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డిని గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, కెఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి, ట్రైబల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వినోద్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, డ్వామా, డిఆర్డిఎ, ఐసిడిఎస్ పీడీలు కె.రామచంద్రరావు, ఎం.ఎన్.రాణి, టి. కనక దుర్గ, జిల్లా ప్రణాళికా అధికారి ఎస్. ఎస్.ఆర్ పట్నాయక్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖల అధికారులు, ఆర్. అన్నపూర్ణ, డా. ఎస్. మన్మధరావు, సంతోష్, పిఆర్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు వి.వి.నగేష్ బాబు, ఆర్. అప్పలనాయుడు, వైద్య ఆరోగ్య శాఖాధికారులు డా. ఎస్. భాస్కరరావు, డా. విజయపార్వతి, డా. ఎం.వినోద్ కుమార్, డా.టి.జగన్ మోహన్‌రావు, జిల్లా విద్యా శాఖాధికారి బ్రహ్మాజీ, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, తహసీల్దారులు, మండల అభివ ృద్ధి అధికారులు ఇతర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - మక్కువ : మండలంలో చెముడు గ్రామపంచాయతీలో లక్ష్మారం రోజున పారిశుధ్య పనులు కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ చెత్త వలన దోమలు అనేక కీటకాలు ఉండటం వలన ప్రజల ఆరోగ్యం హానికరమని మన పరిసరాలు మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూ చించారు. కాలువలో పేరుక వ్యర్థాలను తొలగించడం జరిగింది సేకరించిన వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించారు ఈ కార్యక్రమంలో చెముడు సర్పంచ్ బొంగు రాజేశ్వరమ్మ బొంగు భీమలింగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - సాలూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శు భాకాంక్షలు తెలియ జేయ డానికి వచ్చిన ప్రజలు, అబి .మానులతో గురువారం ఉదయం నుండే మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర నివాసం కిట కిటలాడింది. నియోజకవర్గం నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల నడుమ అట్టహాసంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు, చిన్నారులు సైతం పాల్గొని పూలబొకేలు, మొక్కలను అందజేసి రాజన్నదొర కు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలపటానికి వచ్చినవారందరికీ వేదిక సమీపంలో అల్పా హారం ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరి కుటుంబాలలో సుఖ సంతోషాలను కలగజేయాలని, ఆరోగ్యం, అభివృద్ధితో విరజిల్లాలని రాజన్నదొర కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైకాపా శ్రేణులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం/ రూరల్ : నూతన సంవత్సర వేడుకలు స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికార యంత్రాంగం తో పాటు, నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు కూటమి నేతలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి కార్యకర్తతో ,అధికారి మరియు సిబ్బందితో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడుతూ తిరిగి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. గడిచిన ఏడాది ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి సంక్షేమ పాలన ప్రజలకు అందించిందని అదేవిధంగా 2026 కూడా రాష్ట్ర ప్రజలు సంతోషంగా రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేందుకు ప్రతి అధికారి చెత్తశుద్ధిగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేకును కోసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్రకు శు భాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లాకు చెందిన అధికార యంత్రాంగం తో పాటు రూరల్ సీఐ రంగనాథం తన సిబ్బంది అలాగే రెవెన్యూ యంత్రాంగం అలాగే స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు తరలివచ్చారు.

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం /రూరల్ : రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవనాన్ని కొనసాగించాలని నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు. గురువారం తన ఇంటి వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు పార్టీ శ్రేణులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టి నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందదాయకంగా శుభప్రదంగా ఆయురారోగ్యాలతో మొదలు కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జోగారాకు శు భాకాంక్షలు తెలిపేందుకు పార్టీ శ్రేణులతో పాటు పలువురు పెద్దలు హాజరయ్యారు. రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ప్రభుత్వపరంగా పేదలపై ఎటువంటి చర్యలు జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని పేదలకు కొండంత అండగా నిత్యం ప్రజల మధ్య ఉంటానని హామీ ఇచ్చారు.

ఐటీడీఏ పీఓకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఉద్యోగులు, నాయకులు

విశాలాంధ్ర - పార్వతీపురం : నూతన సంవ త్సరం సంద ర్భంగా సమగ్ర గిరి జన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డికి గురువారం ఐటీడీఏ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, గిరిజన సంఘాల నాయకులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీవో పి మురళీధర్, ఎఓ ఎ. దుర్గాప్రసాద్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ పద్మావతి, పీహెచ్ఓ మణిభూషణరావు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌కు, జాయింట్ కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐఅండ్‌పిఆర్ అధికారులు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డిలకు జిల్లా సమా చార పౌర సంబంధాలశాఖ ఏడి, ఇతర అధికారులు కె.బలమాన్ సింగ్, ఎం.గజపతి రావు, డి.రవికుమార్, సిహెచ్.శ్రీనివాస రావు, సిబ్బంది శ్యామ్, లక్ష్మణరావు తదితరులుకలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జిల్లా, డివిజన్, మండల స్థాయి రిపోర్టర్లు, ఏపీయుడబ్ల్యూజె, ఏపీ యుడ బ్ల్యూఎఫ్ యూనియన్ల నాయకులు, ప్రతినిధులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, సబ్ డివి జన్ ఏఎస్పీ, సబ్ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికా రులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాల తయం ఆవరణలో నూతన సంవత్సరం సందర్భంగా ఆయా యూనియన్ల పరిధిలో అందరు కలిసి కేకులను కూడా కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు క్యాంపైన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, ఎపిసి తేజేశ్వరరావు, ఎఎంఓ కోటేశ్వరరావు, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు గౌరీ శంకర్రావు, రమాజ్యోతి, సూపరెంటెండెంట్లను, విద్యాశాఖ సిబ్బందిని, సమగ్ర శిక్ష సిబ్బంది అందరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పువ్వల కూర్మినాయుడు, గౌరవాధ్యక్షుడు ఎం. శివున్నాయుడు, పార్వతీపురం మండల ప్రధాన కార్యదర్శి మధు, అధ్యక్షులు బి. రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శంకర్రావు, సిహెచ్. పైడపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నూతన సంవత్సరం 2026 వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి క్యాంపు కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి ప్రజలు పోటెత్తడంతో క్యాంపు కార్యాలయం ఆవరణ ఉదయం నుంచే జనసంద్రమైంది. ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు, పుస్తకాలు, పెన్నులు అందజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరిస్తూ, నూతన సంవత్సరంలో కురుపాం నియోజకవర్గ అభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సక్రమంగా అమలు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు పండుగ వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌గా పావని

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా డి.పావని గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న కె.కిషోర్ కుమార్ గత నవంబర్ 21వ తేదీన గ్రేటర్ విశాఖపట్నం లో సానిటరీ సూపర్వైజర్ నుంచి పదోన్నతిపై ఇక్కడ కమిషనర్‌గా జాయిన్ అయ్యారు. తజాయిన్ అయిన కొద్ది రోజులకే ఈయనను రాయపూడిలోని కమీషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని సిడిఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మున్సిపల్ కమిషనర్‌గా డి.పావనిని నియమిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈమె గ్రేడ్ 2 హెదాలో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో గ్రేడ్ 2 కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ ఓన్‌పేపై పార్వతీపురం కమిష నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కు ఇంజనీరింగ్, ప్రణాళిక, పారిశుద్ధ్య, పరిపాలన, రెవెన్యూ మెప్మా, విభాగాల సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ పావని స్థానిక శాసనసభ్యులు విజయచంద్రను, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరిని మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఇంటి వద్ద వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - బెలగాం : నూతన సంవత్సరం సందర్భంగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఇంటి వద్ద గురువారం జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గంలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం, పట్టణం నుండి పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు, నియోజకవర్గం లోని వివిధ శాఖల అధికారులు, పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. 2026వ సంవత్సరంలో రాష్ట్రంతో పాటు పార్వతీపురంనియోజకవర్గం మరింతగా అన్ని రంగాలలోనూ అభివ ృద్ధి చెందేందుకు అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, అలాగే ప్రజలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.